వరదముంపు రాకుండా చర్యలు తీసుకుంటాం..

మౌలాలి డివిజన్ ఈస్ట్ మారుతీనగర్‌లో పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్

మల్కాజిగిరి, ఆగస్టు 31: వరదముంపు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ అన్నారు. శనివారం వర్షం పడుతుండడంతో ఈస్ట్ మారుతీనగర్‌లో కార్పొరేటర్ పాదయాత్రచేసి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ మాట్లాడుతూ కాలనీలో వరదముంపు రాకుండా ఆర్‌సీసీ పైప్ లైన్‌లను నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కుమార్, ఏఈ మధురిమ, వాటర్ వర్క్స్ ఏఈ ఉదయ్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు నరేందర్, మహేందర్, సంజయ్, కుమార్, మాధవచారి, శివగౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ



లక్ష్మాపూర్‌లో నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ప్రముఖులు

శామీర్‌పేట, ఆగస్టు 31: ఆధ్యాత్మిక చింతనతో మనశ్శాంతి లభిస్తుందని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు. మూడుచింతలపల్లిలో సూడిగాలి పర్యటనలో భాగంగా లక్ష్మాపూర్ గ్రామంలో నల్ల పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో, ఉద్దెమర్రిలోని అక్కన్నమాదన్న నిర్మించిన శ్రీవిష్ణు శివాలయాన్ని సందర్శించారు. శ్రీవిష్ణు శివాలయానికి నిర్మిస్తున్న గాలిగోపురం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తాసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ నాగజ్యోతి, మాజీ సర్పంచ్‌లు ఆంజనేయులు, జాము రవి, మాజీ ఎంపీటీసీ నాగరాజు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలుయాదవ్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలతో జాగ్రత్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి

మేడ్చల్, ఆగస్టు 31 : సామాజిక మాధ్యమం సమాజంపై ఎక్కువ ప్రభావం చూపుతుందని, వినియోగంలో విద్యార్థులు, యువత జాగురుకతతో వ్యవహరించాలని ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఓం శివసాయి ఫంక్షన్ హాల్‌లో స్ఫూర్తి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా విద్యార్థినులు తమ వ్యక్తిగత సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో విడుదల చేయవద్దన్నారు. గౌరవ అతిథిగా జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర కార్యదర్శి, రచయిత డాక్టర్ మావుదూరి సూర్యనారాయణ మూర్తి హాజరయ్యారు. అమ్మాయిలపై జరుగుతున్న ఆకృత్యాలపై నిర్వహించిన నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో మేడ్చల్ సీఐ సత్యనారాయణ, కరస్పాండెంట్ కమలాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ దేవరాజ్, యజమాన్య సభ్యులు కమలాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ దేవరాజ్, యాజమాన్య కమిటీ సభ్యులు గణేశ్, సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలం విలువను గుర్తించాలి

గంప నాగేశ్వర్‌రావును సన్మానిస్తున్న కార్యదర్శి టీవీ రెడ్డి,ప్రిన్సిపాల్ శ్రీలత

మేడ్చల్, ఆగస్టు 31: విద్యార్థులు కాలం విలువను గుర్తించి, అనుక్షణం సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ మోటీవేషనల్ స్పీకర్ గంప నాగేశ్వర్‌రావు అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కాలాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలనే విషయం అర్థం చేసుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్‌రెడ్డి, పీఆర్వో రవిసుధాకర్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చీఫ్ మెడికల్ ఆఫీసర్‌కు ఘన సన్మానం

చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. సుకుమార్ దంపతులను ఘనంగా సన్మానించిన హోమియో ఆసుపత్రి వైద్యశాల డాక్టర్లు

రామంతాపూర్,ఆగస్టు 31: రామంతాపూర్ ప్రభుత్వ హోమియో పతి వైద్యశాల చీఫ్ మెడికల్ ఆఫీసర్, అడిషనల్ డైరెక్టర్ ఆయుష్ తెలంగాణ ఇన్‌చార్జి డాక్టర్ జి.వేణుసుకుమార్ శనివారం పదవీ విరమణ పొందారు. హోమియోపతి ఆసుపత్రిలో డాక్టర్లు సమావేశం ఏర్పాటు చేసి అయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి ఆయుష్ డిపార్టుమెంట్‌కు డాక్టర్ సుకుమార్ అంకిత భావంతో పనిచేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి,ప్రొఫెసర్లు శ్రీనివాసులు,సత్యవేణి,తెలంగాణ ప్రభుత్వ గెజిటెడ్ అసోసియోషన్ అధ్యక్షులు డాక్టర్ మోహన్ లాల్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పార్థసారధి,ఆసుపత్రి సూపరిండెంట్ విజయ,రీసర్చ్ ఆఫీసర్ శ్రీదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట: మూడుచింతలపల్లిలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్.

కాప్రా: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తహసీల్దార్ సుచరిత

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

శామీర్‌పేట, ఆగస్టు 31: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణలక్ష్మి నిరుపేదలకు వరం అన్నారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడపిల్లకు పెండ్లి కానుకగా కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడుచింతలపల్లి మండలంలో మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు 56 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాగజ్యోతి, మాజీ సర్పంచ్‌లు ఆంజనేయులు, రవి, మాజీ ఎంపీటీసీలు నాగరాజు, వెంకటేశ్, అఖిలేష్‌రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మురళిగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలుయాదవ్, నర్సింలు, యాదగిరి, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

● **ఘట్‌కేసర్:** ఘట్‌కేసర్‌లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 49మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్,కాంగ్రెస్ నాయకులు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జంగయ్య యాదవ్,చైర్మన్‌లు,మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

● **మేడ్చల్ కలెక్టరేట్:**నాగారం మున్సిపాలిటీలో శనివారం 80 లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మ ల్లారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, తహసీల్దార్ అశోక్, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కమిషనర్ రాజేందర్‌కుమార్ ,కౌ న్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

● **పీర్జాదిగూడ:** కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డలకు వరం అని ఎమ్మెల్యే మ ల్లారెడ్డి, ఎంపీఈటల రాజేందర్ అన్నారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎంపీలు పాల్గొని మేడిపల్లి మండల పరిధిలోని బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలోని 188 మంది షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో కమిషనర్ త్రిశేశ్వర్‌రావు, తహసీల్దార్ హసీనా, డిప్యూటీ మే యర్ శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు శారద ఈశ్వర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, అనంతరెడ్డి, సుభాష్‌నాయ క్, మంజుల రవీందర్, రమ్య సతీశ్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి, నాయకులు దర్గాద యాకర్‌రెడ్డి, బుచ్చియాదవ్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు

● **కాప్రా:** కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల వల్ల పేద కుటుంబాలకు ఎనలేని లబ్ధిచేకూరుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కాప్రాలోని ఓ ఫంక్షన్‌హాలులో కాప్రా తహసీల్దార్ టి.సుచరిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ పథకాల కింద మంజూరైన మొత్తం రూ.2,52,03, 750ను లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే, తహసీల్దార్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో సిబ్బంది,బీఆర్ఎస్‌నాయకులు,పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ ప్రభుదాస్

మల్లాపూర్, ఆగస్టు 31: మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో 1 కోటి 35 లక్షలతో శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జె. ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్కులో రూ. 30లక్షలతో ఓపెన్ జిమ్, పార్కు అభివృద్ధి పనులు, రూ.15 లక్షలతో వెంకటేశ్వరనగర్‌లో, మంగాపురంలో రూ.20 లక్షలు, బీ.కె నగరన్‌లో రూ.45 లక్షలతో సీసీ రోడ్డు పనులు, ఓల్డ్ మీర్‌పేట్‌లో రూ.25 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ డివిజన్‌లలో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టర్, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీ. రూప, ఏఈ స్రవంతి, కాలనీల సంక్షేమ సంఘాలనాయకులు, బీఆర్ఎస్‌నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

నేరేడ్‌మెట్, ఆగస్టు 31: వినాయకనగర్ డివిజన్‌లో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ, తాగునీటిసమస్యను వెంటనే పరిష్కరించాలని శనివారం జలమండలి జీఎం వి. అశోక్‌ను దీన్‌దయాల్‌నగర్ కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో జనరల్‌మేనేజర్‌ను కలిసి విన్నవించినా సమస్యలు పరిష్కరించలేదని ,ఇప్పటికైనా కాలనీలోని డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జీఎంకు వినతి పత్రాన్ని అందిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

నేడు ఉచిత వైద్య శిబిరం

కీసర, ఆగస్టు 31: గోధుమకుంటలోని ఓమౌజయాః కేంద్రంలో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకుఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఆ సంస్థ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

నేరేడ్‌మెట్,ఆగస్టు 31:మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో వివిధ సబ్జెక్టులను బోధించేందుకు అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ తెలిపారు. ఇంగ్లీష్ 2 పోస్టులు, కంప్యూటర్ సైన్స్ 1, చరిత్ర 1, తెలుగు 1, కామర్స్ 4, మ్యాథమెటిక్స్ 1, స్టాటిస్టిక్స్ 1 పోస్టులు భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆయా సబ్జెక్టుల్లో పీజీలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీసం 50శాతం,ఇతరులకు 55 శాతం మార్కులు కలిగినవారికి ప్రాధాన్యత ఇస్తామనారు. అర్హులైన అభ్యర్థులు వచ్చేనెల 3లోపు కళాశాలలోని కార్యాలయంలో తమ దరఖాస్తులను అందజేయాలని ప్రిన్సిపాల్ కోరారు. వివరాలకు అకాడమిక్ కో ఆర్డినేటర్ ఎం. గుణాకర్ ఫోన్ 9848574157ను సంప్రదించాలని కోరారు.

5 నుంచి సదరం క్యాంపులు

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 31: మల్కాజిగిరి ప్రభుత్వ దవాఖానలో సెప్టెంబర్‌లో సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5, 12, 19, 26వ తేదీల్లో సదరం క్యాంపులు ఉంటాయని, క్యాంపుకు వచ్చేదివ్యాంగులు మీ సేవ ద్వారా బుక్ చేసుకున్న స్లాట్ రశీదు, ఆధార్‌కార్డు జీరాక్స్, ఫొటో, లెటెస్ట్ మెడికల్ రిపోర్ట్స్‌తో ఉదయం 10 గంటల వరకు హాజరుకావాలని సూచించారు. సెప్టెంబర్ 2 నుంచి సదరం స్లాట్స్ అందుబాటులో ఉంటాయని, సదరం క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కీసరలో కరెంట్ సమస్యను పరిష్కరించాలి

కీసర, ఆగస్టు31: కీసర మండల కేంద్రంలో నెలకొన్న విద్యుత్ సమస్యను త్వరగా పరిష్కరించాలంటూ పలు కాలనీలవాసులు విద్యుత్ ఏఈ మురళీకృష్ణను కలిసి శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. కీసరగుట్టకు వెళ్లే ప్రధానదారిలోని కాలనీల్లో ప్రతినిత్యం కరెంట్ వైర్లకు చాలా కేబుల్ వైర్లు వేశాడుతున్నాయని, దీంతో రోజుకు రెండుమూడు సార్లు ఫ్యూజ్ పోవడంతో కరెంట్ పోతుందని, ఈ విషయం పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించుకున్నామని ఏఈతో మొరపెట్టుకున్నారు. ఇప్పటికైనా స్పందించి తమ కాలనీల్లో నెలకొన్న విద్యుత్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఏఈకి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

పోచారం ఇన్‌చార్జి కమిషనర్‌గా ఎండీ సాబేర్ అలీ

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎండీ సాబేర్ అలీ

ఘట్‌కేసర్,ఆగస్టు31: పోచారం మున్సిపాలిటీ ఇన్‌చార్జి కమిషనర్‌గా ఘట్‌కేసర్ కమిషనర్ ఎండీ సాబేర్ అలీని జిల్లా కలెక్టర్ గౌతమ్ నియమించారు. ఈమేరకు శనివారం ఆయన పోచారం ఇన్‌చార్జి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.కార్యాలయ సిబ్బంది కమిషనర్ సాబేర్ అలీకి స్వాగతం పలికారు.

జవహర్‌నగర్ కమిషనర్‌గా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

జవహర్‌నగర్, ఆగస్టు 31:జవహర్‌నగర్ కమిషనర్‌గా ఇక్కడ పనిచేసిన తాజ్‌మోహన్‌రెడ్డి శనివారం పదవీ వీరమణ చేయగా, నూతన కమిషనర్‌గా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందజేస్తానని అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు ఆర్‌వో ప్రభాకర్‌యాదవ్, మేనేజర్ నగేష్, మున్సిపల్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

'చవితి'ని ప్రశాంతంగా జరుపుకోవాలి

- నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే బండారిలక్ష్మారెడ్డి సమావేశం
- నిమజ్జనానికి పలు చెరువులు పరిశీలన
- ఉత్సవ కమిటీలతో పోలీసు అధికారుల సమావేశం

కాప్రా చెరువు వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం చేస్తున్న ఏర్పాట్లను జడ్సీ హేమంత్ కేశవ్ పాటిల్, డీసీ జగన్‌తో కలిసి పరిశీలిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

గణేశ్ ఉత్సవ సమితి నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న కుషాయిగూడ ఏసీపీ మహేశ్

ఉప్పల్, ఆగస్టు 31: ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో వినాయకచవితి, నిమజ్జన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, మండప నిర్వాకులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, బండారు శ్రీవాణి, మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి హాజరైనారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేలా చూడాలని, ఏర్పాట్లు చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.నిబంధనలు పాటిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, భక్తులకు సమస్యలు లేకుం డా చూడాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందుకుసాగాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.కార్యక్రమంలో సీఐ ఎలక్షన్‌రెడ్డి, తహసీల్దార్ వాణిరెడ్డి, ట్రాఫిక్ సీఐ లక్ష్మీమాధవి, ఈఈ నాగేందర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పలు చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే

కాప్రా/చర్లపల్లి: వినాయక చవితి సందర్భంగా నిమజ్జన ఏర్పాట్ల కోసం శనివారం కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా, చర్లపల్లి చెరువును ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జోనల్ కమిషనర్ హేమంత పాటిల్‌తో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుకు వెళ్లే రోడ్లలో గుంతలు ఉన్నట్లైతే వెంటనే వాటిని పూడ్చి వేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్కిల్ డీసీ జగన్, పలు విబాగాల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నిర్వాహకులు అనుమతి తీసుకోవాలి

కాప్రా/జవహర్‌నగర్: గణేశ్ ఉత్సవ సమితి నిర్వాహకులు అనుమతి కోసం ఆన్‌లైన్‌లో తప్పనిసరి దరఖాస్తు చేసుకోవాలని, ప్రతి మండపానికి జియోట్యాగింగ్ తప్పనిసరి చేస్తామని కుషాయిగూడ ఏసీపీ మహేశ్ అన్నారు. జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి జమ్మిగడ్డలోని ఓ గార్డెన్‌లో జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో నాగరాజు ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రులపై ఉత్సవ కమిటీ నిర్వాహకులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఏఎస్‌రావునగర్ డివిజన్ అణుపురం కాలనీ కమ్యూనిటీహాలులో కుషాయిగూడ పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన పీస్ మీటింగ్ సమావేశంలో ఏసీపీ మహేశ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా కుషాయిగూడ ఏసీపీ మహేశ్ హాజరై మాట్లాడుతూ రోడ్లపై మండపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, మద్యం మత్తులో యువత హంగామా చేస్తే కటకటాలే లెక్కిస్తారని హెచ్చరించారు.డీజేలు వద్దు... కోలాటాలు, భజనలే చేయాలని సూచించారు. మం డపానికి కరెంటు, అగ్నిమాపక అధికారులతో అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌గౌడ్, ఎస్సైలు ఇద్రీస్‌అలీ, రామునాయక్, వేణుమాధవ్, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ ప్రణీత, కమిషనర్ నాగరాణి, కార్పొరేషన్ మేనేజర్ నగేష్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, కాప్రా డివిజన్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సతీష్‌గౌడ్, నాయకులు సతీష్‌గౌడ్, పాషామీయా, వినయ్‌కుమార్, భాస్కర్,కాప్రా,జవహర్‌నగర్, ద మ్మాయిగూడ పరిధిలోని మండపాల నిర్వాహకులు ఉన్నారు.

గణేశ్ ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం

రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్ల గణేశ్ ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గం

రామంతాపూర్: గణేశ్ ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సెంట్రల్ కమిటి సభ్యులు సింగారం కార్తిక్, రామంతాపూర్ గణేశ్ ఉత్సవ సమి తి వ్యవస్థాపక అధ్యక్షులు తిండేరు హనుమంతరావు స్పష్టం చేశారు. శనివారం రామంతాపూర్ గణేశ్ ఉత్సవ సమితి సమావేశం నిర్వహించారు. అనంతరం రామంతాపూర్ , హబ్సిగూడ డివిజన్ కమిటీలను ఏర్పాటు చేశారు. హబ్సిగూడ కమిటి కన్వీనర్‌గా సోమ శ్రీనివాస్, కోకన్వీనర్లుగా రమేశ్, సీహెచ్ ప్రవీణ్,మహిళా కన్వీనర్‌గా తిండేరు సురేఖ,కొండేరు స్రవంతి,సోషల్ మీడియా కన్వీనర్‌గా శ్రీనివాస్‌రెడ్డి, రామంతాపూర్ డివిజన్ కన్వీనర్‌గా ఆర్. బీరప్ప,కోకన్వీనర్లుగా ఎం.రమేశ్, వీరారెడ్డి,అజయ్ పటేల్, మహిళా కన్వీనర్‌గా సీహెచ్ ప్రశాంతి సోషల్ మీడియా కన్వీనర్‌గా సాయినాథ్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో గాదెనాగరాజు,సాగర్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియాయూనివర్సిటీ,ఆగస్టు31: ఉస్మానియా యూని వర్సిటీ పరిధిలోని డిగ్రీ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీఎస్‌డ బ్ల్యూ కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్, మేకప్ పరీక్ష ఫీజును ఈనెల 12వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 19వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ప్రీ పీహెచ్‌డీ పరీక్ష జవాబు పత్రాల నకలుకు దరఖాస్తులు

ఓయూ పరిధిలోని అన్ని ఫ్యాకల్టీల పరి